హైదరాబాద్ వార్త

బండి సంజయ్ విచారణకు 18న రాష్ట్ర మహిళా కమీషన్ అనుమతి

బేగంపేట మార్చి 15,ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై విచారణను ఆయన కోరిక మేరకు ఈ నెల 18వ తేదీన అనుమతిస్తున్నట్లు తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే.ఈ మేరకు మహిళా కమీషన్ బండి సంజయ్ని మార్చి 15వతేదీన కమీషన్ కార్యాలయంలో వ్యక్తి గతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశించగా, తనకు పార్లమెంట్ సమావేశాల నేపధ్యంలో 15వతేదీన కమీషన్ ఎదుట హాజరు కాలేనని, ఈ నెల 18వ తేదీన కమీషన్ ఛైర్పర్సన్ సూచించిన సమయానికి హాజరు అవుతానని లేఖలో అభ్యర్థించగా కమీషన్ అందుకు సానుకూలంగా స్పందించి 18న 11గంటలకు హాజరు కావాలని సూచించింది. 18న హాజరు కాలేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని నోటీసు ద్వారా కమీషన్ హెచ్చరించింది.

కంటివెలుగుతో దృష్టిలోపాలు దూరం

ఘట్కేసర్, మార్చి 15, ప్రభాతవార్త: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ 13వ వార్డులోని అంథోనీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. స్థానిక కౌన్సిలర్ షేక్ జహంగీర్తో కలిసి ఆమె కంటి వెలుగు నేత్ర శిబిరాన్ని సందర్శించి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు నేత్ర పరీక్షలు చేయించుకొని అవసరమైన కళ్ల జోళ్లు పొందాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో నేత్ర వైద్యులు శ్రేయ, పిహెచ్ఎన్ విమలరెడ్డి, అప్తమాలజిస్ట్, శిరీష, ఎఎన్ఎంలు విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు ధనలక్ష్మి, సిహెచ్.మేఘమాల, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఫస్టియర్ పరీక్షకు
హాజరైన 81,162 మంది విద్యార్థులు
3091 మంది పరీక్షలకు దూరం
విద్యార్థులు మాస్కులు ధరించే వెసులుబాటు

హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త: జిల్లాలో ఇంటర్ మొదటిసంసవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభమ య్యాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 8గంటలకే చేరుకుని సకాలంలో పరీక్షలకు హాజరైనట్లు అధికారులు చెప్పారు. అధికారులు బస్సులు సకాలంలో నడపడంతో విద్యా ర్థులు ఇబ్బందులు లేకుండా పరీక్ష హాల్కు చేరుకు న్నారు. ప్రతి కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష రాసుకోవ డానికి బెంబుళ్లు ఏర్పాటు, త్రాగునీటిని సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచారు. జిల్లా పరి ధిలో 233పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ప్రథమ సంవత్సర పరీక్షకు 84253 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా,81162 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వివరించారు. జనరల్ 76880, వొకేషనల్ విద్యార్థులు 4282మంది హాజరయ్యారని, ఈపరీక్షకు జనరల్ విద్యార్థులు 2843 మంది, వొకేషనల్ విద్యార్థులు 248మంది మొత్తం 3091మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేదని తెలిపారు. అలాగే ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు పట్టుబడలేదని, పరీక్షా కేంద్రాలవద్ద హెచ్సిపి 03,డిఈసి 06, స్క్వాడ్ 29,డిఐఈఓ 04 మంది అధికా రులు తనిఖీలు చేసినట్లు వెల్లడించారు. అలాగే విద్యాశాఖ అధికారులు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మాస్కులు, తాగునీటి కోసం సొంతంగా వాటర్ బాటిళ్లు తీసుకోవచ్చుని తెలిపారు. ఒకే తరగతి గదిలో చాలామంది విద్యార్థులు పరీక్షలు రాయడం ద్వారా జ్వరం , జలుబు వంటి లక్షణాలు ఉంటే విద్యార్థులకు సోకే అవకాశం ఉందని ముందు జాగ్రత్తలో భాగంగా ఈసారి మాస్కులు ధరించి పరీక్షలు రాయవ చ్చునని జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించారు.

ట్రాఫిక్ క్లీయర్ చేసిన విద్యార్థి సంఘాలు.. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు పడ కుండా రద్దీగా ఉండే ఎల్బీనగర్, ఉప్పల్, సికింద్రాబాద్, కూకట్పల్లి, కెపిహెచ్బి కాలనీ ట్రాఫిక్లో చిక్కుకున్న విద్యార్థులకు విద్యార్థి సంఘాల నాయకులు సాయం చేశారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లీయర్ చేయడంతో విద్యార్థులకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంలో సహాయపడ్డారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ట్రాఫిక్ పోలీసులు సైతం వారిని అభినందించారు.

అక్రమార్కుడి ఆదాయం నెలకు అరకోటి

అవినీతిలో రికార్డు సృష్టిస్తోన్న మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ✦ ఏసీబీ అధికారులు ఫ్రెండ్స్ అంటూ అధికారి బిల్డప్

హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) కార్యాలయం అవినీతిలో రికార్డు సృష్టిస్తోంది. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి మామూళ్ళు ఇస్తేనే పైళ్ళపై సంతకం చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్లతోపాటు బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా తన వసూళ్ళ దందాను కొనసాగిస్తున్నట్లు సదరు అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ అండదండలతో పాటు రిజిస్ట్రేషన్ ఐజి కార్యాలయం ఉన్నతా ధికారుల ఆశీస్సులతో సుమారుగా ఐదేళ్ళుగా ఇక్కడే పనిచేస్తూ , బదిలీ కాకుండా ఇక్కడే పాతుకుపోయిన ఓ అధికారి నిత్యం లక్షల వసూళ్ళతో నెలకు అరకోటికి పైగానే అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు అధికారి నగరం, శివార్లలో రూ.కోట్లలో అక్రమాస్తులు ఉన్నట్లు రిజి స్ట్రేషన్ శాఖలోని అధికారులు, ఉద్యోగులే చెప్పుకొంటున్నా రంటే ఆయన అవినీతి ఘన చరిత్ర ఎలా ఉందో అర్థమవుతోంది.

ఏసీబీ అధికారులు తన ఫ్రెండ్స్ అంటూ బిల్డప్

అక్రమ వసూళ్ళలో ఘనాపాఠీ అయిన జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్)కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి అయితే ఏసీబీ అధికారులే తన ఫ్రెండ్స్అంటూ బిల్డప్ ఇస్తున్నట్లు తెలిసింది. ఏసీబీ అధికారులే కాదు పోలీస్ ఉన్నతాధికారులు తనకు స్నేహితులేనంటూ, బిల్డర్లు, రాజకీయ నాయకులతోపాటు రిజిస్ట్రేషన్కు వచ్చే బడా వ్యాపార వేత్తలతో చెబుతూ తన గురించి వారికి గొప్పలు చెప్పుకుంటున్నట్లు తెలిసింది. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా తాను ఏమి చేసినా ఎవరూ ఏమి చేయరనే ఆయన వారికి సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున జిల్లా రిజి స్ట్రార్ కార్యాలయంలో అవినీతి, అక్రమ వసూళ్ళు జరుగుతున్నా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటోనని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఏసీబీ అధికారులు నిఘా పెట్టి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి అక్రమార్కులకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

కూకట్పల్లి సబ్ రిజిస్ట్రార్,
జాయింట్ సబ్ రిజిస్ట్రార్1ల ఇష్టారాజ్యం

జిల్లా రిజిస్ట్రార్(డీఆర్) కార్యాయం అవినీతిలో రికార్డు సృష్టి స్తుండగా కూకట్పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ మహిళా అధికారితోపాటు మేడ్చల్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ 1 కార్యాలయంలో ఓ కీలక అధికారి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రిజిస్ట్రేషన్కు వచ్చే వారికి పగలే చుక్కలు చూపిస్తున్నారు. ఈ కార్యాలయాల్లో

మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం

కొందరు అధికారులు అయితే తాము అడిగినన్నీ మామూళ్ళు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు లేకుంటే ఏవేవో కొర్రీలు పెడుతూ రిజిస్ట్రేషన్కు వచ్చే వారిని పలు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల నిఘా కొరవడడంతో మామూళ్ళ కోసం తమ చుట్టూ తిప్పుకుంటున్నారు. భూముల, ఇళ్ళ రిజిస్ట్రేషన్ కావాలంటే మామూళ్ళు ఇవ్వనిదే పని జరుగని పరిస్థితి ఈ కార్యాలయాల్లో నెలకొంది. ప్రతి లావాదేవిల వెనుక ఖచ్చితమైన రేట్లు అమలులో ఉన్నాయి. లంచాలు ఇస్తే సరే లేకుంటే ఏవోవో సాకులు చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయడంలేదు. స్థిర, చర ఆస్తులు అమ్మినా కొనుగోలు చేసినా అధికారుల చేతులు తడపాల్సిందే. అనేక మంది డాక్యుమెర్ రైటర్లుగా చెలామణి అవుతూ బ్రోకర్ల ముసుగులో అధికారులకు వాటాలు పంచుతున్నారు. అధికారులు నేరుగా డబ్బులు తీసుకుంటే ఏసీబీకి అడ్డంగా బుక్కవుతామని వీరి ద్వారా వ్యవహారాలు చక్కబెడుతున్నారు. ఎవరైనా నేరుగా ఏజెంట్లు, దళారులు లేకుండా కార్యాలయానికి వెళితే వారి అవస్థలు అన్నీ ఇన్నీ కావని చెప్పవచ్చు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఒక్కో పనికి ఒక్కో రేట్ కట్టి తమ అవినీతి దందాను కొనసాగి స్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇక్కడి అధికారుల తీరుతో ఇక్కడికి వచ్చే వారు విగిసిపోతున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారిని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు వ్యవహరించాలని ఓ వైపు రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు ఇస్తున్న ఆదేశాల్ని ఈ కార్యాలయంలో ఎవరూ పట్టించుకోవడంలేదు. రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లు, జిపిఎ తదితర డాక్యుమెంట్లు తీసుకునే విషయంలో మధ్యవర్తులు, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా డబ్బులు తీసుకుంటూ పనులు చేసి పెడుతున్నారు. డబ్బులు ఇవ్వని వారి డాక్యుమెంట్లు ఇవ్వకుండా తిప్పున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో ముడుపులు ఇచ్చి తమ పనులు చేసుకుంటున్నారు.

ఏసీబీ, రిజిస్ట్రేషన్ ఐజీ కార్యాలయాల పేరిట వసూళ్ళు

మామూళ్ళ కోసం బరితెగించిన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారితోపాటు కొందరు సబ్ రిజిస్ట్రార్లు అయితే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)తోపాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయంలో కూడా మామూళ్ళను ఇవ్వాల్సి ఉంటుందని రిజిస్ట్రేషన్కు వచ్చే వారి వద్ద నుంచి మరీ పెద్దఎత్తున మామూళ్ళు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వివిధ రిజిస్ట్రేషన్లకు సంబంధించి బ్రోకర్ల ద్వారా వసూలు చేస్తున్న మామూళ్ళు రోజు వారీగా లక్షలాది రూపాయలు నెలకు కోట్ల వరకు అక్రమ ఆదాయం వస్తున్నట్లు తెలిసింది. ఇలా వచ్చిన అక్రమ ఆదాయాన్ని పై నుంచి కింది స్థాయి అధికారులు, సిబ్బంది వాటాలుగా పంచుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆస్తి విలువను బట్టి లంచాల డిమాండ్ ఈ కార్యాలయాల్లో ఉంది. ఇంతభారీ మొత్తంలో మామూళ్ళను ఇవ్వలేమని కొంత తగ్గించాలని అడదిగితే తమ సీటు కాపాడుకోవాలంటే ఉన్నతాధికారుల తోపాటు అవినీతి నిరోధక శాఖలోని కొందరు అధికారులకు కూడా మామూళ్ళను ఇవ్వాల్సి ఉంటుందని కొందరు రిజిస్ట్రేషన్అధికారులు పేర్కొంటూ తమ అక్రమ వసూళ్ళ దందాను కొనసాగిస్తున్నట్లు ఈ కార్యాలయాలకు వచ్చే వారు వాపోతున్నారు. అవినీతిలో ఆరితేరిన కొందరు అధికారులు ఎంత తెలివిగా వ్యవహరిస్తున్నారంటే తమ తప్పులు, అక్రమాలు బయటపడకుండా బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్ల కార్యాల సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బందితో తమ అక్రమ వసూళ్ళ దందా కొనసాగిస్తున్నారు. మామూళ్ళ కోసం కొందరు రిజిస్ట్రేషన్ అధికారులు ప్రజల్ని జలగల్లా పీడిస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ అవినీతి నిరోధక శాఖతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ ఐజి కార్యాలయం పట్టించుకోకపోవడాన్ని బట్టి చూస్తే ఈ రెండు విభాగాలకు చెందిన కొందరు అధికారులకు మామూళ్ళు ముట్టడం వల్లే మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) జాయింట్ 1 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతోపాటు కూకట్పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వైపు కన్నెత్తి చూడడంలేదనే గుస గుసలు వినిపిస్తున్నాయి.

ఇండ్ల స్థలాలు కోసం ఆందోళన ఉధృతం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాలమల్లేష్

అల్వాల్, మార్చి 15 ప్రభాత వార్త: ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూము ఇళ్ళు పేదలకు అందే వరకు ఆందోళనలు కొనసా గిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేష్ స్పష్టం చేశారు. బుధవారం అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆద్వర్యంలో ధర్నా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన బాలమల్లేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటి వరకు పేదలకు రేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్రూము ఇళ్ళు ఇవ్వడంతో ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్లు 27 171 ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన భూములు అన్యులు పాలవుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వంతో అమీతుమీ తేల్చుకోవడానికి పార్టీ శ్రేణులు సమాయత్తంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు రొయ్యల కృష్ణమూర్తి తోటపల్లి శంకర్ సహదేవ్ సల్మాన్ బేగ్ జంగయ్య యాదయ్య గౌడ్ స్వరూప పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నేతలు

అల్వాల్లో ఐటి రైడ్స్

అల్వాల్, మార్చి 15 ప్రభాతవార్త: అల్వాల్లో రెండు ప్రాంతాలులో ఐటి రైడ్స్ జరిగాయి. దశాబ్దాలు కాలంగా ఆశాజ్యోతి ఫౌండేషన్ను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంటితో పాటుగా ఫౌండేషన్ భవన సముదాయంలో కూడా అధికారులు తనిఖీలు చేశారు. ఓల్డ్అల్వాల్ ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు సమీపంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ను సాజి కె జాన్ నడుపుతున్నారు. ఆనాధ బాలికలను చేరదీసి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటుగా స్వపయం ఉపాధి కోసం వివిధ అంశాలులో శిక్షణ ఇవ్వడం ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యం. మూడు దశాబ్దాలుగా ఈ ఫౌండేషన్ కార్యకలాపాలు సాగుతున్నాయి. బుధవారం తెల్ల వారు జాము నుంచి ఐటి అధికారులు ఫౌండేషన్ భవన పాటుగా నిర్వాహకులు జాన్ నివాసం ఉంటున్న భూపతిరావు నగర్లోని ఇంటి వద్ద ఏక కాలంలో సోదాలు చేశారు. కేంద్ర భద్రతా బలగాలు రక్షణలో సోదాలు సాగాయి. ప్రధానంగా గత కొంత కాలంగా సాగిన ఆర్థిక లావాదేవీలు బయట నుంచి వచ్చిన నిధులకు సంబంధించిన వాటిపై ఆరా తీసినట్లు తెలిసింది. అకౌంట్స్ నిర్వహణలోని పలు అంశాలుపై నిర్వాహకులు నుంచి ఐటి అధికారులు వివరణ కోరారు. పలు దస్తావేజులు తమతో తీసుకుని వెళ్ళినట్లు సమాచారం.

13వ అంతస్థు మీద నుంచి కిందపడి మైనర్ బాలిక ఆత్మహత్య

గచ్చిబౌలి, మార్చి 15 ప్రభాతవార్త : బహుళ అంతస్థుల భవనం 13వ అంతస్థు నుంచి కిందపడి ఓ మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బారంబాకీ జిల్లా హైదర్ఘడ్ ప్రాంతానికి చెందిన విద్యావతి, కమల్ దంపతుల కుమార్తె వర్ష(16) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చింది. కొండాపూర్లోని మైహోం మంగళలో గల 9వ టవర్ ప్లాట్ నెంబరు 1511లో కుటుంబంతో నివాసం ఉంటూ టాటా క్యాపిటల్లో మేనేజర్గా పనిచేస్తున్న వైభవ్ అగర్వాల్ ఇంట్లో వర్ష హౌజ్మేడ్గా పనిచేస్తుంది. కాగా బుధవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో వైభవ్ ఇంటికి వచ్చిన సెక్యూరిటీ గార్డు భవనం పైనుంచి కిందపడి ఓ బాలిక మృతిచెందినట్లు తెలిపాడు. దీంతో కిందకు వెళ్ళి చూడగా తమ వద్ద పనిచేస్తున్న వర్ష రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించింది. దీంతో వెంటనే గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

ఆత్మహత్య చేసుకున్న వర్ష(ఫైల్ఫోటో)

ఉదయం 6.25 ప్రాంతంలో వర్ష తాను ఉంటున్న భవనం 15వ అంతస్థు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకొని ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. వర్ష ఆత్మహత్యపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వెంటనే లక్నో నుంచి వర్ష మేనమామ దీపక్, అత్త సీమలు నగరానికి వచ్చి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. మంగళవారం వీడియో కాల్లో తనతో మాట్లాడిన వర్ష బుధ వారం ఉదయానికి ఎందుకు ఆత్మహత్య చేసుకుందో అర్థం కావడం లేదని అత్త సీమ వాపోయింది. వర్ష గత 15 నెలల క్రితం తమ వద్ద పనిచేసేందుకు వచ్చిందని, ఆత్మహత్యకు గల కారణం తెలియడం లేదని వర్ష పనిచేస్తున్న యజమాని వైభవ్ తెలిపింది. మరోవైపు వర్ష ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు అన్నారు. ఈమేరకు పోస్టుమార్టం నిమిత్తం వర్ష మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రేషన్ డీలర్లకు హెల్త్ కార్డులు మంజారు చేయాలి

చార్మినార్, మార్చి 15 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైయి కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ను బుధవారం కొత్తగా ఎన్ను కోబడిన హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం (1398/2014) అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్తో పాటు సంఘం ప్రతి నిధులు కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు.చైర్మన్ రవీందర్ సింగ్ను శాలువ కప్పి ఘనంగా సన్మానిం చారు. రేషన్ డీలర్లకు కమిషన్ పెంచాలని,రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజారు చేయాలని కోరుతూ సంఘం ప్రతి నిధులు రాష్ట్ర సివిల్ సప్లైయి కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ అనిల్ కుమార్,జాయింట్ కమిషనర్ ఉషారాణి,డిఎస్ఓ రమేష్లను కలిసి రేషన్ డీలర్లు ఎదుర్కొ ంటున్న సమస్యలపై వివరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాయకోటి రాజు,ఆల్ ఇండియా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కోశాధికారి కృష్ణమూర్తి,హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జానకీరామ్,ఉపాధ్యక్షులు జ్యోతిందర్సింగ్,నరేందర్తో పాటు పలువురు పాల్గొన్నారు.కొత్తగా ఎన్నికైన హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులను పలువురు అభినందించారు.

సివిల్ సప్లైయి కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ను హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుస్తె శ్రీకాంత్, ప్రతినిధులు కలిసినప్పటి చిత్రం

వాటర్ ట్యాంక్లో పడిపోయిన మృతదేహం లభ్యం

చార్మినార్, మార్చి 15 ప్రభాతవార్త : పాతబస్తీ మీరాలం వాటర్ ఫిల్టర్ ట్యాంక్లో మంగళవారం మధ్యాహ్నం ప్రూదవశాత్తు పడి పోయిన వాటర్ ఫిల్టర్ కార్మికుడు బాబూరావు మృతదేహం బుధవారం ఉదయం లభ్యమైంది. కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బుచ్చయ్య కథనం ప్రకారం.. జియాగూడ ప్రాంతానికి చెందిన అన్నెల బాబూరావు మీరాలం వాటర్ ఫిల్టర్ బెడ్లో ఫిల్టర్ వాటర్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం బాబూరావు వాటర్ ఫిల్టర్ బెడ్ వద్ద చేతులు కడుగు కుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు అదపు తప్పి వాటర్ ఫిల్టర్ బెడ్లో పడి మృతి చెందాడు.మీరాలం వాటర్ ఫిల్టర్ ట్యాంక్ చాలా లోతు ఉండటంతో బుధవారం రాత్రంగా వాటర్ వర్క్స్,కాలాఫత్తర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కలిసి 12 గంటలు పాటు రిస్క్యూ ఆపరేషన్ చేశారు.వాటర్ ట్యాంక్లోని నీరును తోడటంతో బాబూరావు మృతదేహం బుధవారం ఉదయం లభ్యమైందని సిఐ బుచ్చయ్య తెలిపారు.ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసులు బాబూరావు మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.కాగా బాబూరావు భార్య అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్

కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుంటున్న కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్టు ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసిక్రాస్రోడ్స్లో కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మనిషికి కంటిచూపు ఎంతో ముఖ్యమని, ప్రజలందరికీ కంటి వైద్యం అందించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జంటనగరాలు, రంగారెడ్డి జిల్లా సంయుక్త కమిషనర్లు శ్యామ్సుందర్రెడ్డి, చతుర్వేది, అసోసియేషన్ అధ్యక్షుడు రఘురాంరెడ్డి, కార్యదర్శి జీవిఎస్.గణేష్, కోశాధికారి పంచ తిరుపతిరెడ్డి, ఎం.మధుసూదన్, సంయుక్త కార్యదర్శి కిరణ్కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ చౌరస్తాలో బిజెవైఎం రాస్తారోకో

భారీగా నిలిచిన వాహనాలు.. అరెస్టుచేసి జీడిమెట్ల పోలీస్స్టేషన్కు తరలింపు

కుత్బుల్లాపూర్, మార్చి 15 ప్రభాతవార్త : తెలంగాణ పబ్లిక్ కమిషనర్ను తక్షణం అరెస్టుచేసి నిరు ద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్చేస్తూ కుత్బుల్లాపూర్ భారతీయ జనతా యువ మోర్చ ఆధ్వర్యంలో బుధవారం కుత్బుల్లాపూర్ చౌరస్తాలో భారీరాస్తారోఖో నిర్వహించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ పాల్పడిన అధికారులను తక్షణం అరెస్టుచేయాలని డిమాండ్చేశారు. ఈసందర్భంగా భారతీయ జనతా యవమోర్చ రాష్ట్రనాయకులు బద్దకేశవ్యాదవ్ మాట్లాడుతూ టిఎస్పిఎస్సి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని దీనికి నిరుద్యోగుల నుండి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వారాల మహేశ్, కంది శ్రీరాములులతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రాస్తారోఖోలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు

పెద్దేముల్, మార్చి 15, ప్రభాతవార్త: ఊరు వాడ సల్లంగా చూడు మైసమ్మ తల్లి అంటు గ్రామస్థులు మొక్కులు మొక్కుకున్నారు. పెద్దేముల్ మండలంలోని మారెపల్లిలో బుదవారం ఆరె మైసమ్మ జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరెగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్ష

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైక్లింగ్

రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కంటోన్మెంట్, మార్చి 15 ప్రభాతవార్త : 13 రోజుల్లో 3621 కిలోమీటర్లు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 52 సంవత్సరాల వయస్సులో నాగోల్ బండ్లగూడ ప్రాంతానికి చెందిన బోబ్బా రవీందర్ రెడ్డి సైక్లింగ్ చేసి ఆసియా రికార్డు సృష్టించాడు. ఈ పోటీ ఇండియన్ ఆయిల్ రేస్ అక్రాస్ ఇండియా పేరిట సంస్థ ఆధ్వర్యంలో (డబ్ల్యూయూసీఏ) వరల్డ్ అల్ట్రా సైక్లింగ్ అసోసియేషన్ పర్యవేక్షణలో 2023 ఆగస్టు అల్ట్రా సైక్లింగ్ రేస్‌ను నిర్వహించారు. ఇందులో 13 రాష్ట్రాలకు చెందిన 50 సంవత్సరాల వయస్సు పైబడిన సైక్లిస్ట్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలో తెలంగాణకు చెందిన రవీందర్ రెడ్డి, రేస్‌ను మంగళవారం ఉదయం కన్యాకుమారిలో పూర్తిచేసి రికార్డు సృష్టించారు. రవీందర్ రెడ్డి బుధవారం తెల్లవారుజామున నగరానికి తిరిగి వచ్చారు. రవీందర్ రెడ్డికి అంతరాష్ట్రీయ వెటరన్ అథ్లెటిక్స్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, జాతీయ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఆర్. ప్రభుకుమార్ గౌడ్‌ల ఆధ్వర్యంలో రవీందర్ రెడ్డికి కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సుధీర్, సాయిబాబా యాదవ్, నందకిషోర్, ముకేష్, మహేందర్‌లు పాల్గొన్నారు.

లికేజీలకు బాధ్యత వహించి టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను రాజీనామా చేయాలి

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: గత, ప్రస్తుత ఉన్నత ఉద్యోగ పోస్టులైన గ్రూప్-1, ఎఈ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టుల నోటిఫికేషన్లు, స్వీయ ప్రయోజనాలకై ప్రభుత్వమే లీకేజీలకు పాల్పడిందన్న ఆరోపణల నేపధ్యంలో అవకతవకలు తమ కార్యాలయం నుంచి జరిగాయని సాక్షాత్తు టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి ధృవీకరించిన నేపధ్యంలో వెంటనే రాజీనామా చేయాలని పలు బిసి సంఘాలు డిమాండ్ చేశాయి. తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలైన నిరుద్యోగ యువజన జాక్, యువజన సంక్షేమ సంఘం, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ 2014లో 1,91,000 ఖాళీలతో మొదలైన టిఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాలుగా మూల ఖాళీలతో, పెరిగిన ఖాళీలు భర్తీ చేయకుండా ఎన్నికల సంవత్సరమైన ఈ 9వ సంవత్సరంలో 66 వేల పోస్టులకు అనుమతిచ్చి అందులోనూ ఉన్నత ఉద్యోగ పోస్టులను తమ వారికి ఇచ్చే విధంగా పరిమిత లికేజీలకు అనుమతించగా ఆ ప్రయత్నం వికటించి బహిర్గతమైందని ఆరోపించారు. ఇది సంచలన వివాదస్పదంగానే సంబంధిత కార్యాలయానికి మాత్రమే పరిమితం చేస్తూ స్కాం ప్రభావితం తమపై పడకుండా విఫలయత్నం చేస్తుందన్నారు.

లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న అదానీని తక్షణమే అరెస్టు చేయాలి

డిబిపి అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ అరెస్టు

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: కోట్లాది మంది దేశ ప్రజలను ముంచి లక్షల కోట్ల ఆర్థిక స్కాంకు పాల్పడిన అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత గౌతమ్ ఆదానీని తక్షణమే అరెస్టు చేసి ఉరి శిక్ష విధించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దోపిడీ కుంభకోణాలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని, ఆదానీ ఆస్తులను జప్తు చేసుకుని జాతీయం చేయాలని ఎస్‌బిఐ, ఎల్ఐసి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రెండు లక్షల కోట్ల రూపాయలు రుణంగా తీసుకుని ఎగనామం పెట్టారని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డమూరి మాట్లాడుతూ ఆర్థిక నేరస్తుడైన ఆదానీని సుప్రీంకోర్టు చొరవతో వెంటనే కస్టడిలోకి తీసుకోవాలని చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రోత్సహం అందించడం వల్లనే ఆదానీ దేశద్రోహం చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. దేశంలో అత్యధికంగా ఆర్థిక స్కాంకు పాల్పడిన ఆదానీకి కేంద్ర ప్రభుత్వం మద్దతు పలకడం సిగ్గు చేటని, దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసే ఆదానీ కుంభకోణాలపై పార్లమెంటరీ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపికి వ్యతిరేకంగా నరేంద్రమోదీకి హఠావో దేశ్‌కు బచావో ఆనే నినాదంతో తమ పార్టీ త్వరలో ప్రజా ప్రతిఘటన యాత్ర చేపడుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బీరం సతీష్‌కుమార్, దేవునూరి శ్రీనివాస్, ఇటికాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ ప్రతినిధులు

మౌలిక వసతులు మెరుగు పర్చాలని వినతి

ఇంటిపన్నును రూ.2200 నుంచి రూ.1100కు మదింపు చేసిన మణికొండ కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు ధూలిపాళ్ల సీతారాం తదితరులు

నార్సింగి, మార్చి 15 ప్రభాతవార్త : ఇంటి పన్ను మదింపులో జరిగిన తప్పును సవరించుకొని, రూ.2200 నుంచి రూ.1100లు చేయడం పట్ల మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు ధూలిపాళ్ల సీతారాం ఆనందం వ్యక్తం చేశారు. కాలనీ సంఘాల ప్రతినిధుల బృందంతో కలిసి వచ్చి మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌కు కృజతుతలు తెలిపారు. అలాగే ఫ్రెండ్స్ కాలనీ నుంచి బిఆర్ఎస్‌ఐ వరకు, పంచవటి నుంచి మర్రిచెట్టు వరకు రోడ్ల విస్తరణ, పండెన్‌వాడుపై బాక్స్ రూపంలో కాంక్రిట్ శ్లాబ్ నిర్మించడం, శివసాయి కాలనీకి రహదారి నిర్మించడం, వీధి కుక్కల సమస్య నివారణకు పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని కోరుతూ కమీషనర్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల స్పందన, సవరణ నిర్మాణం దారులకు అనవసర వ్యయాన్ని తగ్గిస్తుందన్నారు. అధికారులు, పాలకులు ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు భారం కాకుండా చూడాల్సిన బాధ్యతను నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. ఈ వేసవిలో నీటి ఇబ్బందులు రాకుండా మున్సిపల్ అండ్ జల మండలి అధికారులు కోఆర్డినేషన్‌తో పని చేయాలని కోరారు. సకాలంలో తామంతా ఇంటి పన్నులు చెల్లిస్తున్నామని, మా సమస్యలను వేగంగా పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులు, అధికారులదేనని సీతారాం ధూళిపాళ్ల పేర్కొన్నారు. ఇక నుంచి మణికొండ మున్సిపాలిటీ ప్రజల ఇబ్బందులు, ఈ ప్రాంత అభివృద్ధిపై మావంతు సలహాలు, సూచనలు పాలకవర్గానికి, అధికారులకు తెలియజేస్తుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యర్శి ఆంజనేయులు, వివిధ కాలనీ సంఘాల ప్రతినిధుల బృందం ఉన్నారు.

నీటి సమస్యలు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే

మెహిదీపట్నం, మార్చి 15, ప్రభాతవార్త : వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ జలమండలి అధికారులను ఆదేశించారు. కార్వాన్ నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలలో నెలకొంటున్న కలుషిత జలాలు, డ్రైనేజీ సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలన్నారు. బుధవారం కార్వాన్ నియోజకవర్గానికి చెందిన స్థానిక కార్పొరేటర్లు, సంబంధిత జలమండలి అధికారులతో కలిసి ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో నీటి సమస్యలపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ...నియోజకవర్గంలో జరుగుతున్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రంజాన్ పండుగ, వేసవి సమీస్తుండడంతో తాగునీటి ఎద్దడి లేకుండ చూడాలన్నారు. నిత్యం సమస్యలు ఎదురవుతున్న చోట సత్వరమే పాత పైపులను తొలగించి నూతన పైపులను ఏర్పాటు చేయాలన్నారు. కలుషిత జలాలు సరఫరా అయితే అధికారులు వెంటనే స్పందించి కలుషిత జలాలు సరఫరా కాకుండా చూడాలన్నారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆయన వెంట లంగర్‌హౌస్, నానల్‌నగర్ కార్పొరేటర్ వజీఉజ్జమా సిద్దికి, మహ్మద్ నసీరుద్దీన్ జలమండలి సీజీఎం వినోద్‌కుమార్ భార్గవ్, డిజిఎం జవర్‌అలీ అధికారులు ఉన్నారు.

త్వరలో అరుంధతినగర్ ప్రాంతంలో సీవరేజ్ పైప్‌లైన్ పనులు పూర్తి

కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్ ప్రాంతంలో నూతన సీవరేజ్ పైప్‌లైన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్‌లోని అరుంధతినగర్ ప్రాంతాన్ని వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి పనులను పరిశీలించారు మాధవరావు లేన్ కాలనీవాసుల ఫిర్యాదు మేరకుఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని, దెబ్బతిన్న పైప్‌లైన్ పనులను క్రమబద్ధీకరించి నూతన పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు.

రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

మహాత్మగాంధీనగర్‌లో పర్యటిస్తున్న రామకృష్ణ

కంటోన్మెంట్, మార్చి15 ప్రభాతవార్తః కంటోన్మెంట్ 5వ వార్డు ఈస్ట్ మారేడ్‌పల్లిలోని మహాత్మగాంధీనగర్‌లో కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు, బీజేపీ నేత రామకృష్ణ పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహాత్మగాంధీనగర్‌లో తాగునీరు, డ్రైనేజీ సమస్యలతో పాటు రోడ్లుకూడా సక్రమంగా లేవని స్థానికులు రామకృష్ణకు తెలిపారు. ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా సమస్యలు ఎదుర్కొంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ త్వరలోనే సమస్యలు పరిష్కారమయ్యేలా చేస్తానని హామి ఇచ్చారు. ప్రజలు బీజేపీకి అండగా ఉండాలని కోరారు.

స్త్రీ సాధికారత, సమాజానికి మహిళల సహకారం ప్రసంగం

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.అనంతలక్ష్మి, రామలింగేశ్వరరావు, లింగాప్రకాశ్ తదితరులు

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: మాతా వాకర్స్ క్లబ్(పద్మాకాలనీ) ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం శంకర్‌మఠ్‌లో జరిగింది. రంగమణి శిష్యబృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగకర్త ఎస్.అనంతలక్ష్మి స్త్రీ సాధికారత, సమాజానికి మహిళల సహకారం అంశంపై ప్రసంగించారు. క్లబ్ ముఖ్య సలహాదారు ఎ.రామలింగేశ్వరరావు, అధ్యక్షుడు లింగా ప్రకాశ్, ఉపాధ్యక్షుడు మురళీధరుడు, కార్యదర్శి ఉదయ్ చంద్, కేశవరావు దేశ్‌పాండే ఆధ్వర్యంలో జరిగింది. సభలో యోగా అధ్యాపకురాలు శోభారాణి, గాయత్రి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు లింగా కృష్ణవేణి, కోశాధికారి ఎ.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొనగా మాస్టర్ ఆఫ్ సరిమణిగా జె.శరత్‌కుమార్ వ్యవహరించారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన ఒప్పందం జరిగింది

హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: గంతపల్లిలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో పెగా సిస్టిమ్స్ టాలెంట్ స్ప్రింట్, అంవతి కాళాశాల మధ్య పెగా యూనివర్శిటి ప్రోగ్రాం-2023 ఎంఓయూ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో పెగా సిస్టమ్స్ సినీయర్ మేనేజర్ శారద ప్రసన్న సత్పతి మాట్లాడుతూ పెగా ప్లాట్‌ఫాం మీద ఉద్యోగ అవకాశాలు గురించి వివరించడం జరిగింది. ఎన్ఎస్ఈ టాలెంట్ స్ప్రింట్ సినీయర్ డైరెక్టర్ డా.గిరిధరన్ మాట్లాడుతూ కళాశాలలో మూడవ సంవత్సరం చదవుతున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ డా.ఎం.ప్రియాంక్, ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, హెచ్ఆర్, డైరెక్టర్ డా.వై.జయప్రద, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కులకర్ణి స్వామిరావు, కళాశాల ఇన్‌చార్జి బోస్‌బాబు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు.

దత్తాత్రేయ నగర్‌లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ

అఫ్జల్‌గంజ్,మార్చి 15ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగ్గిన గుణ పాఠం చెప్పడం ఖాయమని గోషామహల్ నియోజకవర్గం టిడిపి కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.ఎస్.రావు అన్నారు. టిడిపి అధిష్టానం పిలుపు మేరకు గోషామహల్ నియోజకవర్గంలోని దత్తాత్రేయ డివిజన్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన సేవలను వివరించారు.ఆర్‌కె పేట్,ఇందిరానగర్,అంబేద్కర్‌నగర్, కుమ్మరివాడి,గంగాబౌలి తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ పటిష్టతను వివరించారు. ఎ.ఎస్‌రావు సమక్షంలో జనార్దన్‌రెడ్డితోపాటు నలుగురు టిడిపిపార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.అనిల్‌కుమార్,మమ్మద్ రఫీ,అహ్మద్‌షరీష్,అహ్మద్‌షా, కొనేరు కార్తీక్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇళ్ల స్థలాలు అందేలా టియూడబ్ల్యూజే ప్రత్యేక చర్యలు

ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

అల్లం నారాయణను కలిసిన కూకట్‌పల్లి నియోజకవర్గం జర్నలిస్టులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి టియూడబ్ల్యూజే (143) నూతన కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా బుధవారం టియూడబ్ల్యూజే వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను మార్యదపూర్వకంగా కలిశారు. నగరంలోని లకడికపూల్‌లో గల ప్రెస్ అకాడమీ కార్యాలయంలో అల్లం నారాయణతో పాటు టియూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌లను కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా 2005 సంవత్సరంలో రాజేంద్ర డివిజన్ గంధంగూడలో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళ పట్టాలు ఇప్పుడు చెల్లుబాటు కావని, స్థలాల్లో ఇల్లు కట్టుకోవడానికి అనుమతించడం లేదని జర్నలిస్ట్ ప్రతినిధులు అల్లం నారాయణ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా కూకట్‌పల్లి ఎల్లమ్మబండ ప్రాంతంలో ఉన్న స్థలాల విషయంలో కొంతమంది వివాదస్పదంగా మార్చేస్తూ జర్నలిస్టులకు దక్కకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తన దృష్టిలో ఉందని ఉద్యమ సమయంలో కూడా స్థలాలను సందర్శించి కోర్టులో కేసులు వేసిన వారితో మాట్లాడిన విషయాన్ని అల్లం నారాయణ గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందు నుండి టియూడబ్ల్యూజే కృషి చేస్తూ వస్తుందన్నారు. కూకట్‌పల్లి సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌లతో సమావేశమై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాన్ మారుతి సాగర్, రాష్ట్ర నాయకులు ఆర్.కె.దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి శాఖ అధ్యక్షులు చేగూరు మహేందర్, ప్రధాన కార్యదర్శి లోకల్ శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి భాస్కరాచారి, సీనియర్ నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యంను పెంచేందుకు టోర్నమెంట్‌లు ఉపకరిస్తాయి

గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సిహ్మా

ఖానాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిలు

నార్సింగి, మార్చి 15 ప్రభాతవార్త : యువతలో క్రీడా నైపుణ్యంను పెంచేందుకు టోర్నమెంట్ ఎంతగానో ఉపకరిస్తాయని గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ వద్ద కెపిఎల్ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డితో కలిసి నర్సిహ్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం యువతరం 80.శాతం మంది క్రికెట్ ప్రేమికులేనని, వారిలోని నైపుణ్యంను వెలికి తీసేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నిలో 38.టీంలు పాల్గొన్నాయని, విజేతలకు రూ.44,444, రన్నర్‌లకు రూ.22,222లు, ప్రతీ మ్యాచ్‌లో ఉత్తమ బ్యాట్స్‌మెన్, టోర్నమెంట్‌లో ఉత్తమ బ్యాట్స్‌మెన్, బౌలర్‌లకు కూడా నగదు పురస్కారాలు ఇవ్వనున్నట్లు వివరించారు. 10.ఓవర్ల మ్యాచ్ ఉంటుందని, 3.ఓవర్లు పవర్‌ప్లే, ఒక్కో బౌలర్ 2.ఓవర్లు బౌలింగ్ వేయాలని సూచించారు. ఆటగాళ్లంతా 30.నిమిషాల ముందే క్రీడా ప్రాంగాణానికి చేరుకోవాలని తెలిపారు. ఎంతో ఉత్సాహంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. రామేశ్వరం నర్సిహ్మా సరదాగా బ్యాటింగ్ చేసి అభిమానులను అలరించారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయు రాజుల కీర్తికి గోన బుద్దరెడ్డి దోహదం

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్

ప్రసంగిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: తెలుగు సాహిత్యం ప్రభావిస్తున్న కాకతీయుల రాజుల కాలంలో గోన బుద్దారెడ్డి రచనలు దోహదం చేశాయని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. బుధవారం గానసభ నిర్వహణలో 'శతాబ్ది మహనీయుల యాదిలో' కార్యక్రమంలో ప్రముఖ కవి గోన బుద్దారెడ్డి జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ రంగనాథ రామాయణం కావ్య రచనపై సందేహాలున్నప్పటికీ గోన బుద్దారెడ్డి కృతికర్తగా సాహితీపండితులు నిర్ధారించారన్నారు. రంగనాథ రామాయణం జానపద శైలిలో పాటలు, దేశీయత, ప్రాధాన్యంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ముక్తేవిభారతి, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ, ఎం.శ్రీనివాస్, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి, సభ్యులు సిహెచ్‌వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రాచీన కవుల పరిచయ పరంపరం గొప్ప సంప్రదాయం అని, నిరంతరంగా కొనసాగాలన్నారు.

వినియోగదారులను చైతన్యం చేయాలి

ఆల్ ఇండియా కన్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేకల యాదగిరి

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మేకల యాదగిరి తదితరులు

హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త: మార్కెట్‌లోని వివిధ ప్రైవేట్‌సంస్థల చేతుల్లో మోసకపోకుండా వినియోగదారులను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా కన్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేకల యాదగిరి అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్రోల్‌బంకులు, రైస్ మిల్లులు, మెడికల్‌షాప్స్, ఫార్మాస్యూటికల్స్ సంబంధించిన కానీ, హాస్పిటల్స్, సినిమా థియేటర్లు, ఫర్టిలైజర్ షాప్స్, కిరాణాషాపులు, ఆటో మొబైల్స్, ముఖ్యంగా వ్యవసాయదారుల విత్తనాలు వంటి వాటిని వ్యాపారసంస్థలు ప్రతి వస్తువును ఎమ్మార్పీధరలకే విక్రయించాలన్నారు. అదేవిధంగా ప్రతివస్తువు నాణ్యతకలిగి ఉండాలని లేనిపక్షంలో వారిపై కన్యూమర్ ఫోర్ చట్టరీత్య చర్యలు చేపట్టి వినియోగదారులకు న్యాయం చేకూరే విధంగా చేస్తామన్నారు. వినియోగదారుల చట్టాలపై అవగాహన ఉంటేనే ప్రశ్నించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈసమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి సందీప్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు పి.ఎస్.ఎమ్ కేజియా, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కుంభం కవిత, కట్కూరి సంతోష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త: అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ గణగళ్ళ విజయకుమార్ వివరించారు. విద్య, వైద్యం, విధి నిర్వహణ, సామాజిక సేవా క్రీడలు, సాహిత్యం తదితర రంగాల్లో ప్రతిభ కలిగిన వ్యక్తులు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 23న నగరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల చేతులమీదుగా ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందజేయబోతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సంస్థ సభ్యులు గౌలికార్ సుశీల, పల్లెర్ల సాయికుమార్, అర్చన, నందిని పాల్గొన్నారు.

కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు

బేగంబజార్, మార్చి 15ప్రభాతవార్త: చుడీబజార్ రామనోహర్ లోహియా కమ్యూనిటిహాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎస్‌పి వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చుడీబజార్ రాం మనోహర్‌లోహియా కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాన్షీరాం చిత్రపటానికి మాదిగ బందుమిత్ర సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో సుమన్‌కుమార్, వెంకటేష్, రాములు, రాజేష్, హన్మంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి పరామర్శ



నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ సతీమణి చిత్రపటానికి పూల మాలు వే

రేషన్ దుకాణాదారులు సమయపాలన పాటించాలి : కార్పొరేటర్

సోషల్ ఆడిట్‌లో కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

అడ్డగుట్ట, మార్చి 15 ప్రభాతవార్త : అడ్డగుట్టలోని పలు రేషన్ దుకాణాల్లో నిర్వహించిన సోషల్ అడిట్ కార్యాక్రమంలో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలను గురించి అమే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్‌లు సమయాపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంధాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారిణి బీఎన్ సరస్వతి, స్టిఫెన్, నేతలు ఇస్మాయిల్, గౌస్, మోహన్, రవి, గోపి, రాజులు పాల్గొన్నారు.

విజయరామారావు మృతి పట్ల మర్రి సంతాపం

బేగంపేట, మార్చి 15,ప్రభాతవార్త : మాజీ మంత్రి, మాజీ సీబీఐ డైరక్టర్ కె.విజయరామారావు మృతి పట్ల ఎన్‌డిఎమ్‌ఏ మాజీ ఉపాధ్యక్షులు మర్రిశశిధరరెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేసారు. విజయరామారావు మృతి వార్త తెల్సుకున్న మర్రిశశి ధరరెడ్డి ముందుగా ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు.సీబీఐ డైరక్టర్‌గా విజయరామారావు తన మార్కును ప్రదర్శించారని, మాజీ మంత్రిగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.అలాంటి వ్యక్తిని కోల్పో వడం తనకు ఎంతో బాధను కల్గించిందన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, విజయరామారావు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు మర్రి తెలియజేసారు.

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో టిఆర్ఎస్ ప్రగతియాత్ర

సమస్యల పరిష్కారమే తక్షణ కర్తవ్యం
కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 15 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ప్రభుత్వ పరంగా ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చామని మిగిలిన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రగతియాత్రను నిర్వహించి ప్రజలకు ప్రభుత్వపరంగా సహాయ, సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కుత్బుల్లాపూర్ శాసనస భ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్, వాణినగర్, ఇంద్రసింగ్‌నగర్ తదితర ప్రాంతాలలో ప్రగతియాత్రలో భాగంగా స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎంగౌరీష్‌తో కలిసి సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాదయాత్ర నిర్వహించారు.ఈసందర్భంగా వెంకటే శ్వరానగర్ వాసులు తాము ఎదుర్కొంటున్న నాలా ప్రక్షాళన అంశాన్ని ఎంఎల్ఏ, కార్పొరేటర్ల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ ఖాలీస్థలంలో కమ్యూనిటీహాలు నిర్మాణం, కొత్త కరెండు కేబుల్ ఏర్పాటు, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక అంశాలను ఎంఎల్ఏ కె.పి.వివేకానంద్, కె.ఎం.గౌరీష్‌ల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘాల ప్రతినిధులు నాగదీప్‌గౌడ్, మధుకర్‌రెడ్డి, చింతల మల్లేశం, వెంకటేశ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుమ్మరి కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సస్పెండ్ అయిన ఫీల్డ్ అసిస్టెంటును విధుల్లోకి తీసుకోవద్దు

పెద్దేముల్, మార్చి 15, ప్రభాతవార్త: గత రెండు ఏళ్ళ క్రితం సస్పెండ్ అయిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను విధుల్లోకి తీసుకోవద్దని ఉపాధి కూలీలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ మేరకు బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ లక్ష్మప్పకు వినతి పత్రం అందజేశారు. పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బంటు క్రిష్ణను రెండు సంవత్సరాల క్రితం ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి 2022 వ సంవత్సరం వరకు పంచాయతీ కార్యదర్శి ఆధీనంలో ఉపాధి పనులు కొనసాగించారు. గోపాల్‌పూర్ సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మాణంతో గ్రామానికి చెందిన బోయిని రవిని ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించారు. అయితే సస్పెండ్ అయిన బంటు క్రిష్ణ ఉపాధి పనుల కూలీల వద్దకు వెళ్ళి తానే ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉన్నానని,తాను చెప్పినట్లు వినాలని, లేనిచో వర్క్ ఆర్డర్ వచ్చిన తరువాత మీ సంగతి చెబుతానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని కూలీలు పేర్కొన్నారు.

నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్స్

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న చాల్మినార్ శాసనసభ్యులు ముంతాజ్‌అహ్మద్‌ఖాన్,ఈచిత్రంలో పురానాపూల్‌డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్‌లతోపాటు మజ్లీస్ నాయకులు,వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

టైలర్స్‌కు యూనిఫామ్ ధర పెంచాలి

మానవతా ధృక్పథంతో మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆదుకోవాలి

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:రోజు రోజుకు పెరిగిపోతున్న స్కూల్ యూనిఫామ్ మెటిరియల్ ధరలతోపాటు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా టైలర్స్ కుట్టుకూలీ రేటును పెంచాలని తెలంగాణ టైలర్స్ జెఎసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి విజ్ఞప్తి చేసింది. గత దశాబ్ద కాలం నుంచి ఒక్కొక్క డ్రెస్‌కు ప్రభుత్వం కేవలం 50 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదని దీన్ని మానవతా దృక్పథంతో ఆలోచించి 100 రూపాయలకు పెంచాలని జెఎసి విజ్ఞప్తి చేసింది. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి ప్రతినిధులు రాజేశ్వరి, కల్పన, రమేష్, ముత్త వెంకటరెడ్డి, కాశీనాథ్, నిరంజన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ యూనిఫామ్‌కు మెటిరియల్స్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని దీంతో ఏమాత్రం కూలీ గిట్టుబాటు లభించడం లేదన్నారు. ఈ విషయంపై పలు మార్లు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. గత ఏడాది సెప్టెంబరు మాసంలో కుట్టిన యూనిఫామ్‌కు ఇంతవరకు డబ్బులు చెల్లించలేదని, 50 వేల మంది టైలర్స్‌కు 26 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించవలసి ఉందని, వెంటనే చెల్లించాలని కోరారు. కార్పొరేట్ స్కూల్స్ దీట్టుగా స్కూల్ యూనిఫామ్ ఈ ఏడాది నుంచి కుట్టాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని వివిధ డిజైన్‌లతో కుట్టె యూనిఫామ్‌కు ధర వంద రూపాయలుగా చెల్లించాలని వారు కోరారు. తమ సమస్యలపై మంత్రి సబితాఇంద్రారెడ్డి మానవతా ధృక్పథంతో ఆదుకోవాలని కోరారు.

జీవో నెంబరు 317 ప్రభుత్వం పరిశీలించాలి

మహాసభలో మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్

సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 317 జీవో ప్రక్రియ టివివిపిలో మొదలు పెట్టాలని, అలాగే ఉద్యోగుల అభ్యర్థనలను పరిశీలించి ప్రస్తుతం పనిచేస్తున్న స్థానంలోగాని వారు కోరుకున్న స్థానంలో గాని కేటాయించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూని యన్ హైదరాబాద్ జిల్లా 3వ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా మహా సభ పలు తీర్మానాలను ఆమోదించింది. కే ంద్ర ప్రభుత్వంలోని నిర్సంగ్ స్టాఫ్ మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వంలోని స్టాఫ్ నర్సు యొక్క నామీన్‌క్లేచర్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చాలని, రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పిఆర్‌సి కమిటిని నియమించి ఐఆర్ ప్రకటించాలని, అర్హత కలిగిన ఉద్యోగులందరికి ఇన్-సర్సీస్ ట్రైనింగ్ ప్రారంభించాలని సభలోని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ సభలలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఎంసిఎస్ రాజు, ఎం.యాదయ్య, కోశాధికారి షాంత్‌కుమార్, కార్యదర్శి బి.సరస్వతి, ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా తదితరులు ప్రసంగించారు. అంతకు ముందు యూనియన్ హైదరా బాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.వేణుకుమార్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. కాగా ఈ మహాసభలలోనే నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా కె.విరేశంబాబు, కార్యదర్శిగా ఆర్.జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా ఖమరుద్దీన్ కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా ఆరోగ్యమ్మ ఎన్నికైనారు.

లైసెన్స్‌ఫీజు చెల్లింపుపై వెసులబాటు కల్పించాలి

తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాల్‌రాజ్‌గౌడ్, దామోదర్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త: బార్‌అండ్ రెస్టారెంట్ల నుంచి వసూలు చేసే లైసెన్స్ ఫీజు చెల్లింపుపై ప్రభుత్వం వెసులబాటు కల్పించని నాలుగు దశలుగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం అధ్యక్షులు దామోదర్‌గౌడ్ అధ్యర్వంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి గౌరవ సలహాదారు బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లైసెన్స్ డబ్బులు నాలుగు దఫాలుగా చెల్లించేందుకు వెసులుబాటు ఉండేదని ప్రభుత్వం ఇటీవల ఒకేసారి 50శాతం చెల్లించేలా సర్కులర్ జారీ చేసిందన్నారు. అలాగే ఈనెల 20లోగా 50శాతం డబ్బుకట్టుకుంటే 3లక్షల ఫైన్‌తోపాటు లైసెన్స్ రద్దు చేస్తామని అధికారులు బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే కోట్లలో పెట్టుబడి పెట్టి ఇబ్బందులు పడతుంటే 50శాతం కట్టాలంటే తీవ్ర భారం పడుతుందన్నారు. తమ సమస్య చెప్పుకుందామని కమిషనర్ ఆఫీసుకు వెళ్తే కనీసం లోపలికి కూడా వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విజయ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాజుగౌడ్, కార్యదర్శి వెంక టేష్, సంయుక్త కార్యదర్శి దేవరాజ్, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

షాబాద్, మార్చి 15, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామంలో 11 గ్రామపంచాయతీల నుండి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాచన్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ జెండాను జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. షాబాద్ మండలంలో చందన్‌వెళ్లి, సీతారాంపూర్‌లో నెలకొన్న పరిశ్రమల వల్ల యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు. ఎన్నికల ముందు వచ్చే పగటి వేశగాళ్లను నమ్మి మోసపోవద్దన్నారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మెన్లు వెంకటయ్య, నక్క శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు పొన్న నర్సింహ్మారెడ్డి, యాదయ్య, శేఖర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, సర్పంచులు మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, స్వర్ణలతసతీష్ యాదవ్, రమ్యకృష్ణరాంచెంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, మల్లేష్, మంగమ్మ, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల కార్యకర్తలు ఉన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్: మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 15, ప్రభాత వార్త: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో దయార్ధహృదయంతో పేదలు ఆస్పత్రుల్లో చేరి అప్పుల పాలు కాకుండా తన ఫండ్‌ను మంజూరు చేసి ఆదుకుంటున్నాడని అన్నారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that my Client **Mr. KOMARAVOLU PRABHAKAR RAO S/o LATE SATYA NARAYANA,** Aged: about 71 years, R/o H.No.11-13-240, Road No.5, Alkapuri, Near Dilshuknagar, Hyderabad, Telangana State, Lost the Original Registered Sale Deed Document No. 1053/08, Dated 20.02.2008 Registered at Sub Registrar Office At: Medchal on **06th March 2023** while he was coming from Xerox Centre, Alkapuri to his House. Founder may be returned to my Office Address furnished below.

Sd/- Y. KRISHNA MOHAN RAO
Advocate
H.No.8-149/9, Prasoona Nagar Colony, HMT Road, Chintal, Hyderabad-500054.
Cell: 9848092488.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం, కూకట్‌పల్లి జోన్

నిట్ నెం: నిట్ నెం. 15/GHMC/KPZ/CTO/2022-23, తేదీ:14.03.2023. పనిపేరు: మరుగు దొడ్ల నిర్వహణ. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ, చివరి తేదీలు, సమయం: 16.03.2023 ఉ.11.00గం.లు. 24.03.2023 సా.4.00గం.లు. అధికారి పేరు, చిరునామా: శ్రీ డి.గోవర్ధన్‌గౌడ్,చీఫ్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్, కూకట్‌పల్లి జోన్స్, GHMC, సెల్ : 7337367270.
సం/- చీఫ్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్, కూకట్‌పల్లి జోన్.
DIPR.No.13323-PP/CL/Advt/1/2022-23 తేదీ: 15.03.2023

సిఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలు కార్పోరేట్ వైద్యం చేయించుకుంటున్నారు

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, మార్చి 15 ప్రభాతవార్త : సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలు పెద్ద జబ్బులు వచ్చినప్పుడు కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యంను చేయించుకొని ప్రాణాలు నిలుపుకుంటున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ నాయకత్వంలో కిస్మత్‌పూర్‌కు చెందిన లక్ష్మీనారాయణకు రూ.36.వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ తెలంగాణ ప్రజలకు అందడం గగనంగా ఉండేదని, ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న 90.శాతం మందికి ఈ ఫండ్‌ను అందజేసి, పేదల ప్రాణాలు కాపాడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సీఏం కేసీఆర్ రావడం వలన ఆయనకు పేదల కష్టాలపై పూర్తి అవగాహన ఉందని, ఫలితంగానే అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి సీఏం రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశించారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్యంను స్థానికంగానే అందేలా పనులు చేయిస్తున్నారని వివరించారు. మన కోసం పని చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి మనమంతా అండగా ఉంటేనే మరిన్ని మెరుగైన సంక్షేమాభివృద్ధి పతకాలు మనకు అందుతాయన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలపై ప్రజలు తిరుగబడాల్సిన సమయం వచ్చిందని ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జగదీష్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త: ఒంటరిగా ఉన్న మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగమణి అనే గృహిణి కుందన్‌బాగ్‌లోని కేపీ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ను కొనుగోలు చేశారు. తన ప్లాట్‌లోలో ఇంటీరియల్ పనులు చేయించుకుంటున్న నాగమణి అదే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న మయాంక్ అనే వ్యక్తి తన అనుమతి లేకుండా పనులు ఎలా చేస్తారని బెదిరించడంతోపాటు తాను అపార్ట్‌మెంట్ స్థల యజమానిని అని ఇక్కడ ఏం చేయాలన్నా తన అనుమతి తీసుకోవడంతోపాటు తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో తన భర్త రాగానే మాట్లాడాలని నాగమణి మయాంక్‌కు సూచించింది. అవేవి పట్టని మయాంక్ నిత్యం నాగమణి నివాసానికి వచ్చి న్యూసెన్స్‌కు పాల్పడుతుం డటంతో ఈవిషయంపై నాగమణి పలుమార్లు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. రెండురోజుల క్రితం నాగమణి భర్త ఇంట్లో లేని సమయంలో ప్లాట్ వద్దకు వచ్చిన మయాంక్ ఇష్టారీతిన దూషించడంతోపాటు నాగమణి పట్ల అసభ్యకంగా ప్రవర్తించాడు. దీనికితోడు తాను చెప్పినట్లు వినకపోతే నీఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్‌మీడియాలో పెడతానని బెదిరించాడు. దీంతో నాగమణి జరిగిన విషయాన్ని తనభర్త అభినయ్‌కు చెప్పింది. దీంతో మయాంక్‌పై ఇద్దరు కలిసి పంజాగుట్ట పిఎస్‌లో ఫిర్యాదు చేయడంతో ఐపిసి సెక్షన్ 354,506కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉభయ సర్కిళ ఉపకమిషనర్ల ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు

కుత్బుల్లాపూర్‌లో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, మార్చి 15 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళాదినోత్స వేడుకలు కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల లో ఘ నంగా ముగిసాయి. బుధవారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉపకమిషనర్లు మంగతాయారు, ప్రశాంతిలు పాల్గొని వేడుకలలో పాల్గొన్న టిఎల్ఎఫ్ ఎస్ఎల్ఎఫ్ పొదుపు సంఘాల మహిళలకు సాంస్కృతిక క్రీడాపోటీలను నిర్వహించారు. బధవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వ వేడుకలముగింపు సమావేశం ప్రాజెక్టు అధికారి హరిప్రియ అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పొదుపు సంఘాల మహిళలు పెద్దఎత్తున పాల్గొని వివిధ క్రీడల లో తమ ప్రతిభను కనబరిచారు. ఈసందర్భంగా ఉపకమిషనర్లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటేందుకు ప్రభుత్వపరంగా అన్ని అవకాశాలను కల్పి స్తుందని అన్నారు. ప్రాజెక్టు అధికారి హరిప్రియ మాట్లాడుతూ మార్చి 8వతేదినుండి 15వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.

కాచిగూడలోని భద్రుక కళాశాలలో 'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కంటి వెలుగు' శిబిరం బుధవారం నుంచి రీజినల్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ (కోఠి) ఆధ్వర్యంలో కాచిగూడలోని భద్రుక కళాశాలలో ప్రారంభమైంది. ఈ శిబిరం ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగుతుందని ఇన్‌ఛార్జి డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నేడు 109 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 23 మంది కళ్ళజోళ్ళు పంపిణి చేశామని, మరో 45 మందికి కళ్ళజోళ్ళు ఇచ్చేందుకు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని, త్వరలో వారికి కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రుక కళాశాల డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ ఎస్.అభిరామకృష్ణ, ప్రిన్సిపల్ డా.వి.మోహన్‌కుమార్, వైస్-ప్రిన్సిపల్ డా.పి.వెంకటయ్య, క్యాంపస్ మెడికల్ ఆఫీసర్ పూర్ణచంద్రమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంప్ డాక్టర్ మాధవి, ఆప్టోమెట్రిస్ట్ రాజు తదితరులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మేడ్చల్, మార్చి 15. ప్రభాతవార్త : టిఎస్‌పిఎస్‌యు పేపర్ లీకేజ్‌కు బాధ్యులైన వారిని గుర్తించి శిక్షించాలని, అదే విదంగా బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రసాద్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ బిజెవైఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

అన్ని వర్గాల ప్రజలకు సేవలందించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

శంకర్‌పల్లి, మార్చి 15, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలో బుధవారం రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... సరా ర్ సర్వాయి పాపన్నగౌడ్ ఆకాలంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించారన్నారు. గౌడ కులస్థులనే గాక ఇతర కులాల వారికి కూడా ఎన్నో సేవలు అందించారన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారిని ఆదుకుంటున్నారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉంటే వాటిలో ఈత, తాటి మొక్కలను నాటి గౌడ కులస్తులు పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసి వాటిలో ఈత, తాటి, ఖర్జూర మొక్కలను పెంచుతున్నదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు నాలుగు కోట్ల 17లక్షల మొక్కలను నాటి వాటి సంరక్షిస్తున్నారని తెలిపారు. త్వరలోనే ట్యాంక్ బండ్‌పై నీరా సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. రైతుబంధుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గౌడ కులస్థులకు కూడా ప్రభుత్వం పెన్షన్లు అందిస్తున్నదన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలు మన పథకాలను కొనసాగిస్తున్నాయన్నారు. బీజేపీ పాలిత కర్ణాటక రాష్ట్రంలో రైతులకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్‌ను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని గుర్తు చేశారు. సీఎం ఎవరికి భయపడరని కేవలం మన రాష్ట్ర ప్రజలకు మాత్రమే భయపడతారని తెలిపారు. ఎమె ల్యే కాలె యాదయ్య మనసున్న మనిషిని అందరికి సహాయం చేసే గుణం ఆయనలో ఉందని కొనియాడారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు అదృష్టం అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మలక్‌పేట, మార్చి 15 ప్రభాతవార్త: అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎల్‌బినగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి పనులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ఎస్ఎన్‌డిపి అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి పనులలో వేగం పెంచాలని సూచించడం జరిగిందని, దీంతో పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని ఆకస్మికంగా పర్యటించడం జరిగిందన్నారు. చంద్రగార్డెన్స్ నుండి పద్మానగర్ కాలనీ మీదుగా ఒక ప్యాకేజీ పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులలో వేగం పెంచి రానున్న మేనెలలోగా పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులకు, గుత్తేదారులకు గతంలో తెలియజేయడం జరిగిందన్నారు. పనులవిషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, అనిల్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలను గద్దె దించాలి: యెల్మేటి

కాంగ్రెస్ శ్రేణులతో నిరసన వ్యక్తం చేస్తున్న అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త: విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, అదే విధంగా దేశంలోని బడా పారిశ్రామిక వేత్తలకు దేశ సంపదను దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజలు గద్దె దింపాలని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ,మోడీ అండతో ఆదాని చేసిన కుంభకోణంలపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని మల్లాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో విసుగు చెందుతున్న ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ప్రజలకు అండగా ఉంటున్న కాంగ్రెస్ వారి పక్షాన పోరాటాలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న బిఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. బడా పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తున్న కేంద్రంలోని మోడీ సర్కార్ గద్దె దిగక తప్పదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అహ్మద్‌బామ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, అబుబిన్ అలీ, సల్మాన్, ప్రేమ్, విజయ్, వెంకటేశ్, మహేందర్, రాజేష్ శ్రీను, బల్వంత్, ప్రవీణ్, అనిల్, ప్రసాద్, కిరణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం : రాగిడి లక్ష్మారెడ్డి

రాజ్‌భవన్ ముట్టడికి ర్యాలీగా తరలివెళుతున్న లక్ష్మారెడ్డి

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త : రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోందని, అవినీతి పాలన తరమికొట్టాలని ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ ముట్టడికి వెళుతున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు దాసరి కృష్ణ, సుధాకర్ శెట్టి, పి.అంజయ్య, సంజయ్‌జైన్, అబ్దుల్ రషీద్, గణేష్ నాయక్, కిషన్‌నాయక్, రమేష్‌నాయక్, షబ్బీర్ అలీ, వంజరి సంతోష్, భానుగౌడ్, సాయిబాబా, మురళీ, శ్యాం కుమార్, రిజ్వాన్, పసియుద్దీన్, నవీన్‌రెడ్డి, శాంసన్, నరేష్, జహంగీర్, రియాజ్,సాయిరెడ్డి, యూసుప్, పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి బిఎల్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

పేద విద్యార్థికి సాయం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

కుషాయిగూడ, మార్చి 15 ప్రభాతవార్త: బండారి లక్ష్మారెడ్డి నిరుపేదలను ఎల్లవేళలా ఆదుకుంటూ పేదలపాలిటీ ప్రత్యక్ష దైవంగా నిలిచాడని బిఎల్ఆర్ ట్రస్ట్ సబ్యులు, చర్లపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ వేమూరి మహేష్‌గౌడ్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతూ ఫీజు కట్టలేక హాల్‌టికెట్ పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి సమాచారం తెలుసుకున్న ఆయన బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం పదివేల రూపాయల ఫీజును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ట్రస్టు పూర్తి అండగా నిలుస్తూ వస్తుందన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి ఉండడం పేదల అదృష్టమన్నారు.

ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం : చెకొలేకార్ శ్రీనివాస్

ర్యాలీగా తరలివెళ్లిన చెకొలేకార్ శ్రీనివాస్ తదితరులు

మలక్‌పేట, మార్చి 15 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పిలుపుమేరకు అదాని కుంభకోణంపై ఛలో రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి మలక్‌పేట నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఉదంతంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదాని షేర్ల విషయంపై కేంద్ర ప్రభుత్వం మెతకవైఖరిని అవలంభిస్తుందని ఆరోపించారు. దేశ సంపద, ఆస్తులు దోపిడీకి గురవుతున్నాయన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేయడానికి రాజ్‌భవన్ ముట్టడి చేసి మా గొంతు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడానికి చేస్తున్న ప్రయత్నమన్నారు. దేశ సంపద, ఆస్తులు దేశ ప్రజలకు చెందాలన్నారు. ప్రధాని మోడి తన స్నేహితుడు అదానికి దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు.

ఘనంగా ఊర పోచమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు

ఊర పోచమ్మ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్, కార్పొరేటర్ చేతన తదితరులు

రామంతాపూర్, మార్చి 15 ప్రభాతవార్త : రామంతాపూర్ గోఖలేనగర్‌లోని ఊర పోచమ్మ దేవాలయం 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు చండీ హోమం, అనంతరం ధన్వంతరి హోమం,బుధవారం లక్ష్మిహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఊర పోచమ్మ ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, ఉత్సవాలకు వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు తరలివస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కక్కిరేణి హరీష్, ఆలయ కమిటి సభ్యులు, పూజారులు పాల్గొన్నారు.

బిఎస్పి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల వారికి న్యాయం : డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

కాన్షీరాంకు నివాళులర్పించిన డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

సరూర్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త: తెలంగాణలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బిఎస్పి అధికారంలోకి వచ్చిన ప్పుడే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలో బుధవారం బిఎస్పి వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అణచివేతకు గురవుతున్న ప్రజల గురించి ఆలోచించి పీడిత వర్గాలకు రాజ్యాధికారం తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప నాయకుడు కాన్షీరాం అని అన్నారు. కాన్షీరాం ఆశయ సాధన కోసం కృషి జరుగుతున్నదని అందులో భాగంగానే రాష్ట్రంలో బిఎస్పిని అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నర్సింగ్, పి.బాబు, మహేష్, నాగేశ్, ఇబ్రహీం, శాంతికుమార్, రజనీకాంత్, వేణు, సంజీవ, శరత్, జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధిస్తాం : వద్దిగళ్ల బాబు

కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బాబు తదితరులు

తుర్కయంజాల్, మార్చి 15 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వదిగల్ల బాబు మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాబు మాట్లాడుతూ రాజ్యాధికారం మా హక్కు అనే ఆధిపత్య భావజాలాన్ని పటాపంచలు చేస్తూ, దేశంలోని తన రాజకీయ చతురతతో బీఎస్పీ పార్టీనీ అధికారంలోకి తీసుక వచ్చిన ఘనత కాన్షీరామ్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేతరి కుమార్, యదవల్లి శ్యామ్ కుమార్, పట్నం రమేష్ కురుమ, భూతం రమణ, రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే బలాల

అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, మార్చి 15 ప్రభాతవార్త: వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మలక్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. రానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులు, జోనల్‌కమిషనర్ సామ్రాట్ అశోక్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే బలాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు హనుమంతరెడ్డి, అశోక్, రాజేందర్‌రెడ్డి, షీలారాణి, హస్మత్‌అలీ, గోవింద్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, రాధిక, కార్పొరేటర్లు సాలం షాహిద్, మినా జుద్దీన్, అభ్రార్, సైపుద్దీన్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మంచినీరు అందించాలి : కోసికె ఐలయ్య

పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న కోసికె ఐలయ్య తదితరులు

తుర్కయంజాల్, మార్చి 15 ప్రభాతవార్త: తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 22వ వార్డు సరస్వతి నగర్‌లో నెలరోజులనుండి మంచినీటి సమస్యలు ఉండడం వల్ల కాలనీ వాసులు కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులు,చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరామ్‌రెడ్డి సహాయ సహకారాలతో సరస్వతినగర్ కాలనీలో మంచినీటి పైపుల పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ 22వ వార్డు పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించడమే తన భాద్యత అని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశనాయక్,శేఖర్‌యాదవ్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్, నరసింహ, రవి, నాయక్, తావు నాయక్, రాములు, శ్రీను, హరి, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకటేష్, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మహిళా నేతకు బన్నాల ప్రవీణ్ పరామర్శ

బిఆర్ఎస్ మహిళా నేత అనసూయను పరామర్శిస్తున్న పార్టీ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధపడుతున్న చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళా నేత అనసూయ రెడ్డిని బుధవారం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పరామర్శించారు. నాచారంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. స్వల్ప అనారోగ్యానికి గురైన ఆమె పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎ.కొండల్‌రెడ్డి, అబ్బూబాయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు భీమా కార్డుల పంపిణీ

ఎల్.బి.నగర్, మార్చి 15 ప్రభాతవార్త : నాగోల్ ఎస్ఏ డాంగే భవన్‌లోని సిపిఐ అనుబంధ ప్రజాసంఘాల కార్యాలయంలో అసంఘటితరంగ భవన నిర్మాణ కార్మికులకు రూ.5లక్షల ప్రమాదబీమా గుర్తింపు కార్డులను అందజేశారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ ద్వార జారి చేసిన కార్డులు ఉప్పల్ మండలం కొత్తపేట, నాగోల్ డివిజన్ల బాద్యులు బొడ్డుపల్లి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై 30మంది లబ్దిదారులకు కార్డులు అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంగం ఉప్పల్ మండల కమిటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మల్లేష్, సి.లలిత, బ.రాములు, సురేష్, నర్సింహా పాల్గొన్నారు.

ఆపన్నులకు అండగా ఉంటాం : బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త: ఆపన్నులకు అండగా ఉంటామని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు చెందిన ఎర్ర కొమురయ్య యాదవ్ భౌతిక కాయానికి బుధవారం ఉదయం ఆయన నివాళులర్పించారు. అనంతరం యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న వారికి ఓదార్పు, సాయం అవసరమనీ ఈ నేపథ్యంలో సాధ్యమైనంత వరకు తన దృష్టికి వచ్చిన ఆపన్నులను ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దిండు శ్రీనివాస్‌గౌడ్, దడిగ అంజన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

దేశ సంపదను అదానికి దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం : దేప

ఛలో రాజ్‌భవన్‌కు వెళుతున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, మార్చి 15 ప్రభాతవార్త: ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆదానికి దొచిపెడుతోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. దేశ సంపదను ఆధాని, అంబానీలకు దొచిపెడుతూ లక్షల కోట్ల రూపాయల ప్రజల సంపదను ఆవిరి చేస్తూ ప్రబుత్వ రంగ సంస్థలను దివాలా తీస్తున్న నేపథ్యంలో ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ఛలో రాజ్ భవన్ ముట్టడికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్‌శ్రేణులు దేప భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో బయలుదేరారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రబుత్వం అదానీకి అనుకూలంగా క్రోనీ క్యాపిటలిజంవిధానాన్ని అనుసరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా దేశంలోని ఎయిర్‌పోర్ట్‌లు, ఓడరేవులు, విద్యుత్ రంగ సంస్థలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలు పొదుపు చేసుకున్న కోట్లాది రూపాయల డబ్బు మాయమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, బండి మధుసూదన్ రావు, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, తలాటి రమేష్‌నేత, పెద్దపూర సైదులు, ఎన్ఎస్‌యుఐ శివ, బొడ్డుపల్లి మహేందర్, కళ్యాణ్ యాదవ్, ప్రేమ్‌నాయక్, పగడాల శ్రీశైలం, ఇస్మాయిల్, నగేష్‌నేత, అనుదీప్, శ్రవణ్ కురుమ, టైగర్ శివ, మంజునాథ్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు ఎల్ఒసి పత్రాలు అందజేత : ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

లబ్దిదారులకు ఎల్ఒసి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హబ్సిగూడలో లబ్దిదారుడు గౌతమ్‌కుమార్‌కు సిఎం సహాయనిధి పథకం కింద మంజూరైన రూ.ఒక లక్ష పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైనవారికి ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, ముత్యంరెడ్డి, జెబిసి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో సదుపాయాలు కల్పించి సమస్యలు లేకుండా చూస్తాం : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

హయత్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త: కాలనీల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని సూర్యతేజ కాలనీలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో విద్యుత్ స్థంభాలు, వీధిదీపాల కొరత ఉందని కాలనీవాసులు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిచేయాలని అవరసరమైన చోట తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ సమస్యలను ఒక్కక్కటిగా పరిష్కరించి కాలనీవాసుల ఇబ్బందులను తొలగిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరేందర్, ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, స్వామి, మారయ్య, సందీప్‌రెడ్డి, జాలభాస్కర్, గురునాథం, వెంకటరమణ, నర్సింహ పాల్గొన్నారు.

రూ.42లక్షలతో కల్యాణ మండపం : కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి

కల్యాణ మండపం పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత

ఉప్పల్, మార్చి 15 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ హరిజన బస్తీలో రూ.42లక్షల వ్యయంతో చేపడుతున్న రాజీవ్ కల్యాణ మండపం పనులు శరవేగంగా సాగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం హరిజనబస్తీలో రూ.42లక్షల వ్యయంతో చేపడుతున్న కల్యాణ మండపం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కల్యాణ మండపం పనులు శరవేగంగా సాగుతున్నాయని, పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. కల్యాణ మండపం స్లాబ్ పనులు చేపట్టి పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు రైరాల బిక్షపతి, ఏసూరి బాలయ్య, మస్క నగేష్, చిలుగూరి మోహన్, ఎం.జంగయ్య, తోకట సురేష్, బాకారం వెంకటేష్, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,బిక్షపతి, తోకటరాజు, గంజాయి మహేష్, సుక్క జీవన్, నందు, అరుణ్, భాస్కర్, పి.లక్ష్మణ్, జిత్తు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్ గోదాములో కొనసాగుతున్న అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

గోదాముల్లో కొనసాగుతున్న పనులు

హయత్‌నగర్, మార్చి 15 ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 8వ వార్డులోని ప్రశాంత్ గోదామ్స్ యాజమాన్యం చేపడుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ పండుగుల జయశ్రీ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎలాంటి అనుమతులులేకుండా గోదాముల నిర్మాణాన్ని కొనసాగించారని తెలిపారు. సదరు గోదాముల్లో భారీ అగ్నిప్రమాదం జరిగిందని వివరించారు. గోదాముల్లోని రసాయనాలకు మంటలు అంటుకుని దట్టమైన పొగతో ముక్కుపుటలు అదిరేలా వాసన వచ్చిందన్నారు. రసాయనాలు భూమిలో ఇంకి సమీపంలోని భూగర్భ జాలాలు సైతం కలుషితమయ్యాయని తెలిపారు.రసాయనాలు కలిసిన నీటిని తాగిన మూగజీవాలు మృత్యువాత పడ్డాయన్నారు.ప్రమాదం కారణంగా వారంపాటు మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని తెలిపారు. సదరు గోదాముల్లో తిరిగి నిర్మాణాలు కొనసాగుతున్నాయని అనుమతులు లేకుండా కొనసాగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన : కార్పొరేటర్ సునీతరాముయాదవ్

సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సునీత తదితరులు

మల్కాజిగిరి, మార్చి 15 ప్రభాతవార్త: ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలమేరకు గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్‌లో 50 లక్షల అంచన వ్యయంతో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రామూయాదవ్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సంక్షేమం కోసం నూతన కార్యవర్గం పని చేయాలి : పవన్

కాలనీ నూతన కార్యవర్గంతో కార్పొరేటర్ పవన్ కుమార్

ఎల్.బి.నగర్, మార్చి 15 ప్రభాతవార్త: కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ శ్రీ రామలింగేశ్వరకాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్